



జగిత్యాలలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ



# జగిత్యాల కాషాయమయం

- ప్రధాని మోదీ పర్యటన సక్సెస్
- విజయ సంకల్ప సభతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం

జగిత్యాల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ విజయ సంకల్ప సభతో జగిత్యాల జిల్లా కేంద్రం కషాయమయం అయ్యింది. ప్రధాని మోదీ తొలిసారి జగిత్యాలకు రావడంతో పార్టీ శ్రేణులు, ప్రజలు సభకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి లోక్ సభస్థానాలకు చెందిన ముఖ్య నేతలందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నుంచి జన సమీకరణ భారీగా చేపడంతో సభా ప్రాంగణం నిండిపోయింది. షెడ్యూల్ ప్రకారమే మోదీ పర్యటన సాగింది. ప్రధాని వేదిక పైకి రాగానే మోదీ...మోదీ అంటూ ప్రజలు, పార్టీ కార్యకర్తలు లేచి చప్పట్లు కొట్టారు. అనం



తరం సభకు వచ్చిన వారికి ఆయన వేదిక పై నుంచి అభివాదం చేశారు. మోదీ తన ప్రసంగంలో నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి అభ్యర్థులు ధర్మపురి అరవింద్, బండి సంజయ్, గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. వీరి గ్యారంటీకి మోదీ అండగా ఉంటారని ప్రధాని చెప్పడంతో ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## తెలుగులో ప్రసంగం ప్రారంభం

సభలో మోదీ ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంతో సభికులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ప్రసంగంలో ఆద్యంతం ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం మోదీ చేశారు. ఈ సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ప్రజలు బీజేపీ పట్టం కట్టనున్నారని అర్థమవుతోందని ప్రధాని చెప్పడంతో స్థానికుల నుంచి మంచి స్పందన వచ్చింది. మోదీ తన ప్రసంగంలో



భరతమాత వేషధారణలో చిన్నారి, నినాదాలు చేస్తున్న మహిళలు

ఎక్కువగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. విజయ సంకల్ప సభ విజయవంతం కావడం బీజేపీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపింది. మోదీ ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. కేంద్రంలో బీజేపీ సర్కారు హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పీఎం మోదీ ప్రజలను ఆకర్షించే విధంగా ప్రసంగించారు. మోదీ సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంది

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

జగిత్యాల టౌన్: కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. జగిత్యాలలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాళేశ్వరం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు కేసీఆర్ కుటుంబ సభ్యులు దోచుకుందన్నారు. లిక్కర్ స్కాం, గొర్రెల స్కాం, దళితబంధు స్కాం ఇలా బీఆర్ఎస్ పాలనలో ప్రజాధనం దోపిడికి గురయిందని విమర్శించారు. దేశంలో సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. మెజార్టీ ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారన్నారు. ప్రధానంగా మహిళలు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. దక్షిణ భారత దేశంలో రోజురోజుకు బీజేపీ బలపడుతుందన్నారు. ఇటీవల ప్రధానీ మోదీ దక్షిణ భారత దేశంలో జరుపుతున్న పర్యటనల్లో బీజేపీ బలోపేతం తేటతెల్లం అవుతుందన్నారు. ప్రధాని మోదీ నిర్వహించిన ప్రతీ బహిరంగ సభకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.

## ఉద్యమాల గడ్డ.. జగిత్యాల

**- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్**

జగిత్యాల ఉద్యమాల గడ్డ అని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. జగిత్యాలలో రామన్న, గోపన్న తీవ్రవాదుల చేతిలో అమరులయ్యారని గుర్తు చేశారు. వీరులనుగన్న జగిత్యాల గడ్డలో పీఎఫ్ఐ అనే దేశద్రోహులు అడుగుపెట్టడం ఆందోళనకరంగా ఉందన్నారు. రాముడి పేరు చెబితే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గజగజ వణుకుతున్నారన్నారు. దేశ ప్రజల భాగస్వామ్యంతో అయోధ్యలో రాముడి గుడి కట్టింది బీజేపీయేనని స్పష్టంచేశారు. బీజేపీ బరాబర్ రాముడి పేరుతోనే ఎన్నికలకు వెళ్తుందని, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు దమ్ముంటే బాబర్ పేరుతో ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. నిజాం సమాధి వద్ద మొకరిల్లిన కేసీఆర్, ఒవైసీ సోదరులను కట్టివేసి రజాకార్ల సినిమా చూపించాలన్నారు.

### పర్యటన సాగిందిలా..

- ఉదయం 10.45 గంటలకు పీఎం మోదీ హెలికాప్టర్ ద్వారా హైద్రాబాద్ నుంచి జగిత్యాలకు చేరుకున్నారు.
- ఉదయం 10.55 నిమిషాలకు పట్టణంలోని పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో ఏర్పా టు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగారు.
- 11.15 నిమిషాలకు కాన్వయ్ ద్వారా రోడ్డు మార్గంలో హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వద్దకు చేరుకున్నారు.
- 11.32 నిమిషాలకు పీఎం మోదీ ప్రసంగం ప్రారంభించారు.
- 12.20 గంటలకు ప్రజలకు వీడ్కోలు చెబుతూ పీఎం మోదీ సభా వేదిక వద్ద నుంచి హెలి ప్యాడ్ వద్దకు వెనుదిరిగారు.
- 12.35 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా పీఎం మోదీ హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

### మోదీ సభ సైడ్ లైట్స్

- ప్రధాని మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించడంతో సభికులు చప్పట్లు, ఈలలు వేశారు.
- సుమారు గంట పాటు పీఎం మోదీ జగిత్యాల సభ వేదిక వద్ద గడిపారు.
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు పలుకుతూ ప్రధానీ మోదీ పిలుపు మేరకు సభికులు తమ మొబైల్స్‌లోని టార్చ్‌లైట్ ఆన్ చేసి కేరిం తలు కొట్టారు.
- విజయ సంకల్ప సభలో పీఎం మోదీ వచ్చిన తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి కిషన్ రెడ్డికి మినహా ఇతరులెవరికి ప్రసగించే అవ కాశం దక్కలేదు.
- ఎంపీ బండి సంజయ్ ప్రసంగిస్తున్న సమ యంలో యువకులు కేరింతలు కొట్టారు
- ప్రధాని మోదీ కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థులను నా సోద రులు అని సంబోదించారు.





మోదీకి నమస్కరిస్తున్న ఎంపీ బండి సంజయ్



పెద్దపల్లి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను అభినందిస్తున్న మోదీ



ప్రధాని మోదీని సన్మానిస్తున్న బీజేపి నాయకులు



హాజరైన కార్యకర్తలు, జనం

# ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలి

- ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూడాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల కమిషన్ నిబంధనలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం నడుచుకోవాలని సూచించారు. నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసు కుంటామని కలెక్టర్ తెలిపారు. సభలు, సమా వేశాల నిర్వహణకు 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలని, సువిధ కింద ఆన్‌లైన్‌లో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందిస్తామని, వారు ఓటు హక్కును వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటర్లను ప్రలోభ పెట్టే ఘటనలు దృష్టికి వస్తే సీ విజిల్ యాప్‌లో అప్పటికప్పుడే ఫోటోలు, వీడియోలు డౌన్‌లోడ్ చేసి పెట్టవచ్చని సూచించారు. వెంటనే అధికా రులు చేరుకొని చర్యలు తీసుకుంటారని తెలి పారు. ఎన్నికల నిబంధ నలు, అనుమతులు, అభ్యర్థుల ఖర్చుల వివరాలపై రాజకీయ పార్టీల నేతలకు అధికారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్డీవో పవన్‌కుమార్, ఆర్డీవో కె మహేశ్వర్, టౌన్ ఏసీపీ నరేందర్, రాజకీయ పార్టీ నాయకులు మడుపు మోహన్, నాంపల్లి శ్రీనివాస్, అనిల్‌కుమార్, కాళ్యాడపు ఆగయ్య, మిల్కూరి వాసుదేవ రెడ్డి, శివ పాల్గొన్నారు.



చొప్పదండి మండలం ఆర్నకొండ వద్ద వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న కలెక్టర్

## ఎన్నికల కోడ్ ఉల్లంఘునపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా డబ్బులు, మద్యం తరలించినా, పంపిణీ చేసినా, కోడ్ ఉల్లంఘన జరిగినా ప్రజలు నిర్భయంగా కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ 24 గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే 1950, 1800-4254-731 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి సమాచారమివ్వవచ్చని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే అంశంపై ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో అధికారులు చేరుకొని విచారణ జరుపుతారని తెలిపారు. ఓటర్ కార్డు రాకున్నా, ఓటు హక్కు ఉన్నదా లేదా తెలుసుకోవడంతోపాటు పలు అనుమానాలను నివృత్తి కోసం ఆయా నంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు.. ఓటు హక్కులేని వారు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15 వరకు అనుమతి ఉందని చెప్పారు. 18 ఏళ్ల నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


## నగదు, మద్యం అక్రమ తరలింపును అడ్డుకోండి

చొప్పదండి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ తరలింపును అడ్డుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం చొప్పదండి మండలం ఆర్నకొండలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాను పటిష్టం చేయాలన్నారు. వాహనాల నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ నరేందర్, ఎస్ఐ ఉపేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేశ్

కరీంనగర్ టౌన్, మార్చి 18: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని ప్రజలను చైతన్యపరచాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేశ్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం, సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గృహహింస నిరోధక చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, మహిళలకు సంబంధించిన ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. భారత రాజ్యంగం కల్పిస్తున్న హక్కులను, చక్కగా చదువుకుని క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్, కళాశాల ప్రిన్సిపాల్ కె సరిత, శిక్షణ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా 'పది' పరీక్షలు

- మొదటిరోజు 33 మంది గైర్హాజరు

కరీంనగర్ టౌన్, మార్చి 18: జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా కాపీయింగ్, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. విద్యార్థులు పరీక్షా సమయానికి గంట ముందు నుంచే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. గ్రేస్ పీరియడ్ ఇవ్వడంతో ఐదు నిమిషాలలోపు వచ్చిన విద్యార్థులందరిని పరీక్షలకు అనుమతించారు. జిల్లాలో 77 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయడంతోపాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్ష పూర్తయ్యే వరకు మూసివేయించారు. మొదటిరోజు జరిగిన ప్రథమ భాషా పరీక్షకు 12,458 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరుకావలసి ఉండగా 13 మంది గైర్హాజరయ్యారు. 43 మంది ప్రైవేట్ విద్యార్థులకుగాను 23 మంది పరీక్షలు రాయగా 20 మంది గైర్హాజరయ్యారు. రెగ్యులర్, ప్రైవేట్ కలిపి 33 మంది పరీక్షలకు గైర్హాజరైనట్లు డీఈవో సిహెచ్‌విఎస్ జనార్దన్‌రావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 49 కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశామని తెలిపారు.



కరీంగనర్ ఓల్డ్ హైస్కూల్ కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

## 'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని సెయింట్ అల్ఫోన్స్, ధన్గర్‌వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లోని పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. దివ్యాంగుల పరీక్ష రాస్తున్న గదిని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వేణుకుమార్, బి రమేశ్‌బాబు, చీఫ్ సూపరింటెండెంట్లు మోహన్‌రెడ్డి, ప్రమోద, డీవో లక్ష్మణ్‌రావు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

**CHANGE OF NAME**

I, VARADA SAROJANA, W/O. VARADA RAMESH R/O. H.NO. 6-1-184, POCHAMMAWADA, JAGTIAL PROPER AND MANDAL OF JAGTIAL DISTRICT, TG, AADHAAR NO. 2656 4468 7493, CHANGED MY NAME AS VARADA LAXMI W/O. VARADA RAMESH, AND I AM CALLING AS VARADA LAXMI W/O. VARADA RAMESH, IN THE SOCIETY AND PUBLIC IN GENERAL.

AJK-15088

**డి.టి.పి. ఆపరేటర్ కావలెను**

★ కరీంనగర్‌లోని ఆఫీస్ నందు పనిచేయుటకు తెలుగు డి.టి.పి ఆపరేటర్ కావలెను. సంప్రదించండి. సెల్ : 80745 74860

AJK-185671

**లోన్స్ ఇప్పించబడును.**

★ వ్యాపార ఋణాలు (MSME) గృహ ఋణాలు, గృహ తనఖా ఋణాలు (NRI) (Commercial) నేషనల్ బ్యాంకుల ద్వారా మరియు ప్రైవేట్ బ్యాంకుల ద్వారా అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సెల్ : 73823 33365, 97043 40702

AJK-185638

**3+2 స్కీం కలదు**

**LOSE**

★ తీగల సురేష్ S/o. తీగల అంజనేయులు గౌడ్, ఇ.నెం. 9-86, గ్రా అపూర్, మం ముస్తాబాద్, జి రాజన్న సిరిసిల్లకి చెందిన J9839440 నెంబర్ గల పాస్‌పోర్ట్ అపూర్ నుండి ముస్తాబాద్‌కి వెళ్ళె మార్గమధ్యలో పడిపోయినది దొరికినవారు సంప్రదించగలరు. సెల్: 9491598708

AJK-185529

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

## విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

● ఎస్‌యూ ఉపకులపతి ఆచార్య సంకశాల మల్లేష్

గణేశ్‌నగర్, మార్చి 18: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని ఎస్‌యూ ఉపకులపతి ఆచార్య సంకశాల మల్లేష్ సూచించారు. శాతవాహన విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెవెన్ డే రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ ఫర్ పీహెచ్‌డీ స్టూడెంట్స్ అండ్ యంగ్ ఫాకల్టీ ఇన్ సోషల్ సైన్సెస్ ఇన్ తెలంగాణ రీజియన్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ పరిశోధక విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పరిశోధనలో అవలంభించే స్టాటిస్టికల్ మెళకువలు, పరిశోధన ఆవశ్యకత తదితర అంశాలు ఈ కోర్సు ద్వారా నేర్చుకోవచ్చన్నారు. ఆచార్య బి.సుధాకర్‌రెడ్డి హానరరీ డైరెక్టర్ ఐసిఎస్ఎస్ఆర్, సదరన్ రీజియన్ మాట్లాడుతూ పరిశోధన అంశాల పట్ల నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు ఐసిఎస్ఎస్ఆర్, ఆర్థికపరమైన సహాయం చేయటానికి ముందుకు వస్తుందన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్ మాట్లాడుతూ రీసెర్చ్ మెథడాలజీపైన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పీహెచ్‌డీ విద్యార్థులతో పాటు అధ్యాపకులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవటంలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హరికాంత్ మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు ఎప్పుడు కొత్త అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. శాతవాహన విశ్వావిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్‌వీ శ్రీరంగప్రసాద్ మాట్లాడుతూ ఈ పరిశోధన కోర్సును విద్యార్థులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటి రోజు ఆచార్య సుధాకర్‌రెడ్డి 'ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఏనాబ్లెడ్ రీసెర్చ్ ఇన్ సోషల్ సైన్సెస్' అనే అంశం పైన తన సెషన్‌ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు డాక్టర్ ఎం మనోజ్‌కుమార్, డాక్టర్ కృష్ణకుమార్, డాక్టర్ తిరుపతి, బి.నరేష్ డాక్టర్ పరశురాములు, పరిశోధక విద్యార్థులు అజీజ్, విజయానంద్, వివిధ విశ్వ విద్యాలయాల నుంచి వచ్చిన పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నరు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌యూ ఉపకులపతి మల్లేష్

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

సిరిసిల్ల క్రైం, మార్చి 18: సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్‌లోని ఓ మెడికల్ షాప్ వద్ద 48ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి పడిపోవడంతో స్థానికులు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ అతను మృతిచెందినట్లు టౌన్ సీఐ రఘుపతి సోమవారం తెలిపారు. ఇతని వివరాలు ఎవరైనా తెలిసినచో సమాచారం అందివ్వాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆ వ్యక్తి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచామని పేర్కొన్నారు. గతంలోనూ రెండు సార్లు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందాడని, ఇతని వివరాలు తెలిస్తే ఫోన్ నెం. 8712656366కు సమాచారం అందివ్వాలని ఆయన పేర్కొన్నారు.

## హుజూరాబాద్ ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీ

● రూ. 8.64లక్షలు దోచుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు


ఏటీఎంను పరిశీలిస్తున్న ఏసీపీ, సీఐ

హుజూరాబాద్, మార్చి 18: గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంలో చొరబడి భారీ ఎత్తున డబ్బు దోచుకెళ్లిన సంఘటన హుజూరాబాద్‌లో చోటు చేసుకుంది. టౌన్ సీఐ బొల్లం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. హుజూరాబాద్ పట్టణంలోని కోర్టు సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో శనివారం బ్యాంకు సిబ్బంది సుమారు రూ.25లక్షలు పెట్టి వెళ్లిపోయారు. సోమవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంలోకి చొరబడి ఏటీఎం మిషన్‌ను కట్టర్‌తో కట్‌చేసి అందులో ఉన్న రూ.8.64లక్షలు దోచుకెళ్లారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఏసీపీ శ్రీనివాస్‌జీ, టౌన్ సీఐ బొల్లం రమేష్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ఏటీఎం మిషన్‌ను పరిశీలించారు. క్లూస్ టీమ్ వచ్చి ఏటీఎంను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. ఈ మేరకు టౌన్ సీఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | శివశక్తి ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
తారకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | శ్రీ ప్రియ 70 ఎ/సి - తుక్కుగూడ
తార్నాక్/రీ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంపూర్ణ 70 - వనస్థలిపురం | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు
సర్గమ్ 70 ఎ/సి - అల్వాల్ | సాయిపూజా 70 - సూరారం
విజయంతి 70 ఎ/సి - నాచారం


ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00, 11.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 8.00am | మేఘ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
శ్రీమయూరి 70 - వనస్థలిపురం 8.00am | భవాని 70 - జీడిమెట్ల 8.00am

VAISHNAVI ARTS 8801447725

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల




DISTRIBUTION BY PVR INOX PICTURES

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 6.00, 9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15 | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15, 2.15

BHUVANESHWARI PICTURES

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

NTR CINEMAS 9030161717


ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మహాలక్ష్మి 70 - కొత్తపేట | వెంకటేశ్వర - గుమ్మడిదల
సినీ ప్లానెట్ - కొంపల్లి | పివిఆర్ - మూసారాంబాగ్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | ఐనాక్స్ సత్య - కవాడిగూడ
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి | ఎస్.సి.ఐ.ఎల్ - మల్కాజిగిరి
ఇన్‌ఆర్బిట్ మాల్ - మాదాపూర్ | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
గలేరియా - పంజాగుట్ట

TIGER HILLS PRODUCATION 9989522999

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

కళారత్న మూవీస్ 7815971127 / 9848028739

## వివాహ ఊరేగింపులో విషాదం

● డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో యువకుడి మృతి

ఓదెల, మార్చి 18: మండలంలోని కొలనూర్‌లో ఆదివారం రాత్రి ఒక వివాహ ఊరేగింపులో డ్యాన్స్ చేస్తూ కరీంనగర్‌కు చెందిన రావుల విజయ కుమార్(30) అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. అతని మిత్రులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. విజయకుమార్ మిత్ర బృందం కొలనూర్‌కు చెందిన ఓ వ్యక్తి వివాహానికి వెళ్లారు. అనంతరం ఊరేగింపు నిర్వహిస్తున్న క్రమంలో విజయ్‌కుమార్ డ్యాన్స్ చేస్తూ, అకస్మాత్తుగా అక్కడే కుప్పకూలాడు. దీంతో స్థానికులు, మిత్రులు ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్ష అనంతరం అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య రావుల పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, సోమవారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌రెడ్డి తెలిపారు.

## ప్రమాదవశాత్తు యువకుడి మృతి

ధర్మారం, మార్చి 18: మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన భూత గడ్డల నర్సింగం(35) అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో నీట మునిగి మృతి చెందాడు. కొత్తూర్ గ్రామ శివారులో సాగల నారాయణ పొలం వద్ద ఉన్న వ్యవసాయ బావిలో చేపలు పట్టేందుకు నర్సింగం దిగాడు. బావిలో తూరు తీగ అతని చేతులకు చుట్టుకుని అదే బావిలో మునిగి మృతి చెందాడు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

SUPER HIT నేడే చూడండి




శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30 | తార్నాక 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | ఆర్తి 70ఎంఎం - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm | సినిమాస్ - చందానగర్ 8.15pm
పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
ఎస్‌2 నోవా - మల్లాపూర్ 4.50pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00
జీఎస్ఎమ్ - మదీనగూడ 11.20am | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
NAVODAYA PICTURES 9505093322, 9848028739

నేడే చూడండి




సప్తగిరి 70ఎంఎం – ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm | సినిమాస్ - చందానగర్ 5.15pm
గలేరియా - పంజాగుట్ట 11.00am | సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.30am
పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm | ఎంజీఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50am
ఎస్‌2 నోవా - మల్లాపూర్ 1.30pm | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
జీఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.45pm
నెక్సస్ సత్య - కవాడిగూడ 10.25am
SRI VIJAYA FILMS

విజయవంతమైన 2వ వారం




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
తార్నాక 70 ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15 | ASIAN స్వప్న - కాటేదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 6.15, 9.45 | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 7.30pm | గలేరియా - పంజాగుట్ట 10.50pm | మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.45
సత్యం - అమీర్‌పేట్ 4.20pm | ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55pm | సుధా - కారిబండ 4.50,10.10
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.15,5.25,8.35 | పీవీఆర్ - ఎర్రమంజిల్ 1.15pm
GLOBAL CINEMAS LLP

# రైతు సమస్యల పరిష్కారంలో బీజేపీ విఫలం

● కాళేశ్వరం అవినీతికి ఆస్కారం ఇచ్చింది మోదీనే ● తెలంగాణ ఫలితాలే దేశంలో పునరావృతం ● ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల , మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రైతు సమస్యల పరిష్కారంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఎంపీ సీట్లు సున్నాకే పరిమితమవుతాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి అమ్మకానికి పెట్టేలా చేసిన వ్యక్తి మోదీ అని అన్నారు. జగిత్యాలలో నిర్వహించిన సభలో మోదీ చేసిన ప్రసంగంలో దేశ భవిష్యత్ ప్రణాళిక వివరించాల్సి ఉండగా నిస్తేజంగా ఉందని, నిర్మాణాత్మకంగా ఉంటుందని భావిస్తే స్పష్టత లోపించిందన్నారు. ప్రధాని హోదాలో ఉన్న మోదీ బాధ్యతారహితంగా మాట్లాడారన్నారు. దశాబ్ద కాలంగా మోదీ దేశాన్ని పరిపాలించినప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. మూడు నల్ల చట్టాలను ఉపసంహరించాలని రైతులు ఉద్యమిస్తే ప్రధాని వెను కడుగు వేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల పంటలకు గిట్టుబాట ధర కల్పనకు కృషిచేశామని గుర్తు చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఎంత వరకు నెరవేర్చారో కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలన్నారు. నిజామాబాద్‌లో గతంలో కంటే ఇప్పుడు పసుపు పంట సాగు 30 వేల ఎకరాలకు తగ్గిందని ఆరోపించారు. షుగర్ ఫ్యాక్టరీ గురించి మోదీ మాట్లాడడం ఆచ్చర్యం కలిగిస్తుందని అన్నారు. నిన్నటి వరకు బీఆర్ఎస్, బీజేపీ అలయ్, బలయ్‌గా ఉండి ఇప్పుడు ఎన్నికలకు ముందు డ్రామాలు ఆడుతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి కేంద్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని, జాతీయ హోదాగా గుర్తించకపోవడంతోనే అవినీతికి ఆస్కారం బీజేపీనే కల్పించిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టుపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ న్యాయ విచారణకు కమిటీ వేసిందన్నారు. తెలంగాణ పట్ల మోదీ వివక్ష చూపడంతోనే అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. లిక్కర్ కేసులో నిందితురాలిగా ఉన్న కవితను ఇంతకాలం ఎందుకు అరెస్టు చేయలేదో ప్రజలకు తెలుసునని కేవలం ఎంపీ ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకే అరెస్టుకు తెరలేపారన్నారు. రాష్ట్ర ఎన్నికల ఫలితాలే దేశంలో కూడా పునరావృతం అవుతాయని బీజేపీ నిజరూపం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పీ సీసీ సభ్యుడు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి ఉన్నారు.

## జనశక్తి పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

సిరిసిల్ల క్రైం, మార్చి 18: జనశక్తి నక్సలైట్ల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్‌కు చెందిన పాకాల సాయి అనే వ్యక్తిని సోమవారం కోనరావుపేట పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్‌కు చెందిన సాయి అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత విప్లవ సంస్థ అయిన జనశక్తి అరుణోదయ సంస్థలో పనిచేస్తున్నట్లు చెప్పి అమాయక ప్రజలను బెదిరింపులకు పాల్పడుతూ పార్టీ ఫండ్ పేరిట ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. జనశక్తి నక్సలైట్ల పేరుతో డబ్బులు వసూళ్లకు పాల్పడే వారి సమాచారం అందివ్వాలని, ఎవరైనా ఫోన్‌కాల్‌చేసి బెదిరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## కోడ్ ఉల్లంఘనపై కేసు నమోదు

కరీంనగర్‌క్రైం, మార్చి 18: కిసాన్‌నగర్‌లోని బేతెస్తచర్చి సెక్రటరీ కవ్వంపల్లి తిమోతిపై కేసు నమోదు చేసినట్లు కరీంనగర్-3 టౌన్ సిఐ తెలిపారు. మానకొండూర్ శాసన సభ్యుడు సత్యనారాయణను చర్చిలోని పిలిచి సన్మానించినందుకు ఎన్నికల కోడ్‌ఉల్లంఘన కింద మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి నివేదిక ప్రకారం కరీంనగర్-3 టౌన్‌లో తిమోతిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు

కరీంనగర్ క్రైం, మార్చి 18: మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ కరీంఉల్లా తెలిపారు. నగరలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 19 మందిని కరీంనగనర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా ఏడుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష, 16 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందన్నారు. మిగతా 12 మందికి 18,000 రూపాయల జరిమానా విధించడం జరిగిందన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నగరంలో ప్రతి రోజు స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లు ఉంటాయన్నారు. ఈ సంవత్సరంలో 61 మందికి మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు జైలు శిక్ష పడిందన్నారు.

## 22లోగా బీహెచ్‌ఎంసీటీ పరీక్ష ఫీజు చెల్లించాలి

గణేశ్‌నగర్, మార్చి 18: ఎస్‌యూ పరిధిలోని బీహెచ్ఎమ్‌సీటీ(బ్యాచిలర్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్ క్యాటరింగ్ టెక్నాలజీ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ విద్యార్థులు పరీక్ష రుసుం చెల్లించడానికి ఈ నెల 22వరకు గడువు ఉందని ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుంతో 27వతేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.


## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



లక్ష్మయ్య(ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, మార్చి 18: శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తూ బైక్ ప్రమాదం జరిగి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని గంగారం గ్రామ శివారులో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. మండలంలోని మొట్లపల్లికి చెందిన దొమ్మటి లక్ష్మయ్య(64) తన కొడుకు తిరుపతితో కలిసి ద్విచక్ర వాహనంపై సుల్తానాబాద్ మండలం పెరుకపల్లిలో ఆదివారం ఒక శుభకార్యానికి హాజరయ్యారు. రాత్రి మొట్లపల్లికి తిరిగి వస్తుండగా గంగారం శివారులో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న దొమ్మటి లక్ష్మయ్య చేతి కర్రకు ఎదురుగా వస్తున్న టాటాఏస్ వాహనం తాకడంతో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పైనుంచి తండ్రీకొడుకులు కిందపడ్డారు. తిరుపతికి స్వల్ప గాయాలు కాగా లక్ష్మయ్య తలకు బలమైన గాయాలయ్యాయి. టాటాఏస్ వాహనదారుడు తీవ్ర గాయాలైన లక్ష్మయ్యను వైద్యం కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఎస్‌ఐ ఓంకార్ యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.00,9.00 | SVC శ్రీలక్ష్మీఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | తార్నాక 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15 | గణేష్ 70 - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45 | BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00 | సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 1.45,7.40 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | శుక్రవారం నుండి:
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,7.10 | సుష్మ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
సినీటౌన్ - మియాపూర్ 10.15,5.05 | విజేత 70 ఎంఎం - బోరబండ | ఆరాధన70 ఎంఎం - తార్నాక | శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్
12.00,2.45,8.10,10.50 | 10.50,7.35,10.30 | 10.30,1.30,4.30,7.30,10.30
10.35,1.30,7.35,10.15 | 10.15,3.50,7.15,10.30 | 11.30,7.20
10.10,4.35,11.00 | 10.10,1.20,7.45,11.00 | 11.50,7.20
10.00,2.15,4.55,7.45,11.00 | 10.05,1.15,6.45,10.40 | 11.00,7.20
10.15,7.20 | 10.50,2.05,7.55,11.00

# సింగరేణి, ఎన్టీపీసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

● కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి విస్మిత తేజ్

జ్యోతినగర్, మార్చి 18: సింగరేణి, ఎన్టీపీసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి విస్మిత తేజ్ సూచించారు. విస్మిత తేజ్ ఎన్టీపీసీలో సోమవారం పర్యటించారు. ఉదయం రామగుండం ఎన్టీపీసీకి చేరుకున్న విస్మితకు ఈడీ కేదార్‌రంజన్ పాండు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టీఎస్‌టీపీపీ) కంట్రోల్ రూంను పరిశీలించారు. ప్రాజెక్టుకు చెందిన ఆపరేషన్ అధికారులతో, యువ ఎగ్జిక్యూటివ్ ట్రైనీతో సమావేశమై విద్యుత్ కేంద్రం పనితీరుపై చర్చించారు. టీఎస్‌టీపీపీలోని ఇతర విభాగాలను ఏరియల్ వ్యూలో అదనపు కార్యదర్శి విస్మిత పరిశీలించారు. తరువాత 2600 మెగావాట్ల రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో పర్యటించారు. ఈ సందర్భంగా బొగ్గు సరఫరా, అన్‌లోడింగ్‌కు సంబంధించి ఆ శాఖ అధికారులతో మాట్లాడారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లోని 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును అదనపు కార్యదర్శి విస్మిత తేజ్ సందర్శించారు. దేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు నిర్వహణ, పనితీరుపై ఆమె సంబంధిత అధికారులు, సిబ్బందిని అభినందించారు. అనంతరం



టీఎస్‌టిపిపిలో పర్యటిస్తున్న అదనపు కార్యదర్శి విస్మిత తేజ్

ఎన్టీపీసీ, సింగరేణి సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సింగరేణి, ఎన్టీపీసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, బొగ్గు సరఫరా, అన్‌లోడింగ్, కోల్ స్టాక్ విషయంలో సమస్యలు రాకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీనివాస్, ఎన్టీపీసీ ఈడీ(ఎఫ్ఎం) ప్రదిప్తా కుమార్ మిశ్రా, రామగుండం ఈడీ కేదార్ రంజన్ పాండు పాల్గొన్నారు.

# వివాహిత హత్య

● గొంతు నులుమి ఘాతుకం
● పోలీసులకు లొంగిపోయిన నిందితుడు

మల్యాల, మార్చి18: మండలంలోని మ్యాడంపల్లి శివారులో ఓ వివాహిత తన మొదటి భర్త చేతిలో హత్యకు గురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాలకు చెందిన కరుపి అంజలి(22)కి గొల్లపల్లి మండలం అగ్గిమల్లకు చెందిన కొల్లూరి నరేష్‌తో నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. కొద్ది రోజులు సాఫీగానే సాగిన వీరి సంసారంలో గొడవలు మొదలయ్యాయి. గొడవలు కాస్త ముదిరి ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో రెండేళ్ల క్రితం విడిపోయారు. అనంతరం అంజలికి సిద్దిపేటకు చెందిన మరో యువకుడితో కుటుంబ సభ్యులు వివాహం జరిపించారు. ఈ క్రమంలో అంజలి ఆదివారం మొదటి భర్త నరేష్ ఇంటికి వచ్చి కలుసుకుంది. అదే రోజు ఇద్దరి మధ్య ఏం జరిగిందో ఏమో గానీ మరునాడు సోమవారం ఉదయం అంజలి మృతదేహాన్ని మల్యాల మండలం మ్యాడంపల్లి శివారులో కొందరు గుర్తించారు. నరేష్ మద్యం మత్తులో అంజలితో గొడవ పడి ఆదివారం గొంతు నులిమి హత్యకు పాల్పడినట్లు ఘటనా స్థలాన్ని బట్టి స్థానికులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా సోమ వారం గొడవ పడ్డ ప్రదేశానికి వెళ్లిన నరేష్ మృతదేహాన్ని చూసి అనంతరం నేరుగా గొల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. అక్కడి పోలీసులు మల్యాల పోలీసులకు సమాచారం అందించడంతో నరేష్‌ను మల్యాల స్టేషన్‌కు తరలించారు అనంతరం మల్యాల సీఐ రవి, ఎస్సై అబ్దుల్‌రహీం సంఘ టన స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



అంజలి (ఫైల్)

## రేపటి నుంచి ఇంటర్ మూల్యాంకనం

కరీంనగర్ టౌన్, మార్చి 18: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ నెల 20 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం (స్పాట్) నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జి.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. భౌతిక శాస్త్రం, అర్థశాస్త్రం జవాబు పత్రాల మూల్యాంకనం నిర్వహిస్తున్నందున అధ్యాపకులు సకాలంలో హాజరుకావాలన్నారు.

## 26 నుంచి బీ ఫార్మసీ పరీక్షలు

గణేశ్‌నగర్, మార్చి18: ఎస్‌యూ పరిధిలో బీ ఫార్మసీ మొదటి, రెండో సెమిస్టర్ పరీక్షలు 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రూ.7,600 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, మార్చి 18: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7,600 పలికింది. సోమవారం మార్కెట్ యార్డుకు 31మంది రైతులు 382క్వింటాళ్ల విడి పత్తి, ఎనిమిది మంది రైతులు 12క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.7,600, కనిష్ఠ ధర రూ.6వేలు చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. గత శుక్రవారం క్వింటాల్ రూ.7800 పలికిన పత్తి ధర తాజాగా రూ.200 దిగింది.

# సంస్కృతీ సంప్రదాయాలను పిల్లలకు అందించాలి



సుద్దాలను సన్మానిస్తున్న భారతి సాహిత్య సమితి సభ్యులు

కోరుట్ల, మార్చి 18: మన సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు అందించాలని సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. పట్టణంలోని సినారె కళాభవనంలో భారతి సాహిత్య సమితి స్వర్ణోత్సవ ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జు జువ్వాడి నర్సింగరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాహిత్య సమితి వ్యవస్థాపకుడు స్వర్గీయ డాక్టర్ అందే వెంకటరాజం రచించిన "నిండగిరి నరసింహ శతకం"ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశోక్‌తేజ మాట్లాడారు. కళలకు నిలయాలుగా కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలు నిలుస్తాయని అన్నారు. సామాజిక చైతన్యంలో సాహిత్యం పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. తాను ఎంత ఎత్తుకు ఎదిగినా సాహిత్యంలో తనకు కోరుట్ల ప్రాంతం తల్లి లాంటిదని, తనకు మార్గదర్శనం చేసిన ఈ గురువులను ఎన్నటికీ మరచిపోలేనని అన్నారు. సమితి సభ్యులు డాక్టర్ ఆశోక్ తేజ, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య సమిత సభ్యులు కంచర్ల రామాచార్య, బట్లు హరికృష్ణ, అందే రాజేంద్ర ప్రసాద్, రాజోజు భూమేశ్వర్, బ్రహ్మణగారి శంకర్ శర్మ, అందే శివప్రసాద్, ఆడెపు శేఖర్, కల్యకోట చంద్రప్రకాష్, రాస భూమయ్య, తత్వాది మాదివి-రాజేంద్ర ప్రసాద్, గోనే శ్రీహరి, వనపర్తి చంద్రమోహన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ధర్మపురి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, మార్చి 18: ధర్మపురి క్షేత్రంలో మార్చి 20 నుంచి జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. స్థానిక నంది విగ్రహం నుంచి దేవాలయం వరకు గల ప్రధాన రహదారి వరు చేపట్టిన ఏర్పాట్లను సోమవారం ఆయన మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రంలోని దేవాలయంలో జరిగే స్వామి వారి కళ్యాణం, బ్రహ్మపుష్కరిణి (కోనేరు)లో జరిగే తెప్ప, డోలోత్సవాలు, ఉత్సవాల కోసం హాజరయ్యే భక్తుల వాహనాల కోసం పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. భక్తుల కోసం అందించే తాగు నీరు, గోదావరి నది వద్ద భక్తుల స్నానాలు సంబంధించిన వసతుల ఏర్పాట్లను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రంలో 13 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాకు హాజరయ్యే భక్తులు గోదావరి నది స్నానం చేసుకుని స్వామి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం చేసే వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రత్యేక వసతుల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీ సభ్యులు కూడ సమన్వయంతో పని చేసి అన్ని వేళలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. అనంతరం నూతన ఉత్సవ కమిటీ సభ్యులు జక్కు రవీందర్, బాదినేని సత్యనారాయణ, రాందేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఏదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, పసుపునూటి శ్రీకాంత్,



ఉత్సవ కమిటీని అభినందిస్తున్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

మాదాసు మల్లేష్, కొమురెల్లి పవన్‌కుమార్, నేదునూర్ శ్రీధర్‌ను ఆయన శాలువా కప్పి సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఉత్సవ కమిటీ సభ్యులు జక్కు రవీందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్ పాల్గొన్నారు.

-ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ చౌరస్తా వద్ద కటుకం స్టూడియోస్ వారిచే నిర్మించబడిన ఓ అంబేడ్కరుడా మీకు పోటీ ఎవ్వరూ అనే సాంగ్ పోస్టర్, సాంగ్ ప్రోమోను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ భీమనాతి శారద, లైరిక్ కటుకం నరేందర్, సింగర్లు శాంతాకుమారి, గంగాధర్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు

సుభాష్‌నగర్, మార్చి 18: జిల్లా ఆస్పత్రిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్లుగా తెలిసింది. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌లో పనిచేసే సిబ్బంది మద్యం సేవించిన వీడియో వైరల్ కావడంతో ఆసుపత్రిలో కలకలం రేగింది. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డిని వివరణ కోరగా వీడియోలు తమ దృష్టికి రాగానే ఘటనకు పాల్పడిన సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సరెండర్ చేశామని, సమాచారాన్ని కలెక్టర్‌కు తెలియజేశామని చెప్పారు.

## ఎస్సెస్సీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



ప్యాడ్లు పంపిణీ చేస్తున్న రావూస్ హైస్కూల్ చైర్మన్ ప్రభాకర్‌రావు

కరీంనగర్ టౌన్, మార్చి 18: నగరంలోని రావూస్ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కాంక్షిస్తూ వారి పేర్లతో సోమవారం స్థానిక మహాశక్తి దేవాలయంలో స్కూల్ చైర్మన్ ప్రభాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆయన ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ, సర్టిఫికెట్స్ ఫైల్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెహమాన్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌యూ వీసీ మల్లేష్

కరీంనగర్ రూరల్, మార్చి 18: నగరంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సంకశాల మల్లేష్, కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, పోటీ పరీక్షలకు కావాల్సిన శిక్షణను అందించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాల హుండీల లెక్కింపు

కరీంనగర్ కల్చరల్, మార్చి 18: నగరంలోని దేవాదాయశాఖ పరిధిలోని మంకమ్మతోట వేంకటేశ్వరస్వామి దేవాలయ హుండీలను శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు లెక్కించనున్నట్లు ఈఓ ఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

●నగరంలోని దేవాదాయశాఖ పరిధిలోని మంకమ్మతోట భక్తాంజనేయస్వామి దేవాలయ హుండీలను 28న ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు జ్యోతీనగర్ హనుమాన్ సంతోషిమాత ఆలయ హుండీలను లెక్కించనున్నట్లు ఆలయాల ఈఓ ఎన్ అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

●నగరంలోని దేవాదాయశాఖ పరిధిలోని కోతిరాంపూర్ పోచమ్మ దేవాలయ హుండీలను మంగళవారం ఉదయం 10గంటలకు, గిద్దెపెరుమాళ్ళ ఆలయ హుండీలను మధ్యాహ్నం 2 గంటలకు లెక్కించన్నుట్లు ఆయా ఆలయాల ఈఓ ఎండపెల్లి మారుతి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేటి నుంచి గీతామందిర సన్యాసమఠ వార్షికోత్సవాలు

కరీంనగర్ కల్చరల్, మార్చి 18: నగరంలోని అశోక్‌నగర్ శనివారం అంగడి ప్రాంతంలో నెలకొల్పిన మళయాళ సద్గురు గీతామందిర సన్యాసమఠంలో మంగళ, బుధ, గురువారాల్లో 33వ వార్షికోత్సవాలను ప్రస్తుత మఠాధిపతి విష్ణుసేవా నందగిరిస్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భగవద్గీత పారాయణం, అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు, వివిధ దేవతల పారాయణాలు, మహాత్ముల సందర్శనం, ఉపన్యాసములు జరగనున్నాయి. మఠంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించాలని నిర్వాహకులు కోరారు.

## జ్యోతిష్మతిలో క్రీడాపోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు

తిమ్మాపూర్, మార్చి18: జ్యోతిష్మతి అటానమస్ కళాశాలలో క్రీడాపోటీలు సోమవారం 'స్పోర్ట్స్ ఫీస్టా-2004' పేరుతో ప్రారంభించారు. ఈ పోటీలను కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాపోటీలు 12రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులలో మానసికోల్లాసంతో పాటు శారీరకంగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారం, త్రోబాల్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్ లాంటి పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ రావు, డీన్ అకడమిక్స్ వైశాలి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ పి.సంపత్‌రావు, కోఆర్డినేటర్స్ సి.హెచ్.సజన్ రావు, రాజేష్ గుణ, సత్య తేజ, ఉదయ్ ప్రకాష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి

జమ్మికుంట రూరల్, మార్చి 18: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి శివారులో గల 389సర్వే నెంబర్‌లోని 6.18గుంటల ప్రభుత్వ చెరువు శిఖం భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ మేడిపల్లి ఓదెలు, రేండ్ల నాగరాజులు సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. సర్వేయర్ ద్వారా కొలతలు వేయించి, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలకు విరాళాలు ఇవ్వాలి

తిమ్మాపూర్, మార్చి18: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల జిల్లా స్వాతంత్ర్య ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి శిక్షణ కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగులను పోషించడానికి ప్రతి ఒక్కరూ విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావాలని ట్రస్టు చైర్మన్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు. సోమవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సముద్రాల జనార్ధన్ రావు, గాజుల భగవాన్, జాప వెంకట రమణారెడ్డి, సైకాలజిస్ట్ గాలిపల్లి నాగేశ్వర్, ముదుగంటి సుధాకర్‌రెడ్డి, ఏఓ బాలరాజు, ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

శంకరపట్నం, మార్చి 18: గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో అరవింద అన్నారు. సోమవారం ఎరడపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణులకు సీమంతాలు, చంటి పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్రవంతి, టీచర్లు శోభ, స్వరూప, సుభద్ర ఉన్నారు.

## నేటి నుంచి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

సైదాపూర్, మార్చి 18: సైదాపూర్ మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మివేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ గోదాపద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ అర్చకులు చక్రపాణి లక్ష్మీనరహరిచార్యులు తెలిపారు. ఈ నెల 25 సోమవారం వరకు వైభవంగా జరుగనున్నట్లు తెలిపారు. 21న స్వామి వారి కల్యాణం జరుగుతుందన్నారు. ఇందుకు ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్‌గా ముదిరాజ్‌లనే నియమించాలి



మాట్లాడుతున్న నగేశ్ ముదిరాజ్

సుభాష్‌నగర్, మార్చి 18: తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య (ఫిషరీస్ ఫెడరేషన్) చైర్మన్‌గా ముదిరాజ్ వర్గానికి చెందిన వారినే నియమిం చాలని మన తెలంగాణ ముదిరాజ్ మహాసభ మత్స్యకారుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేశ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార వ్యవస్థ నియమ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఈ నియామకం చేపట్టారని అన్నారు. గత ప్రభుత్వం మత్స్య సహకార సంఘాల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ముదిరాజ్ కులస్తులను గత ప్రభుత్వం చిన్నచూపు చూడడం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తోందని ఆరోపించారు. కొత్తగా ఏర్పడిన 23 జిల్లాలకు సహకార సంఘాలను నమోదు చేసి, ప్రజాస్వామిక పద్ధతిలో సహకార చట్టాల ప్రకారం 33 జిల్లాలలో ఎన్నికలు నిర్వహించి, రాష్ట్ర స్థాయి సమాఖ్య(ఫిషరీస్ ఫెడరేషన్)కు పాలక మండలిని నియమించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఇప్పటికే అడ్‌హక్ కమిటీలను ఎంపిక చేసుకొని, జిల్లా సహకార సంఘాల నమోదు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూరైందని తెలిపారు. కొన్ని జిల్లాల్లో జిల్లా సహకార సంఘాలకు పూర్తిస్థాయి ఎన్నికలను కూడా నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన ఇతర జిల్లాలన్నింటికి పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటుకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి, రాష్ట్రస్థాయి ఫెడరేషన్‌కు పూర్తి స్థాయి పాలక మండలిని నియమించాల్సిన తరుణంలో నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్‌ను నియమించడం చట్ట విరుద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్‌ను నియమించే పద్ధతికి స్వస్తి పలికి సహకార సంఘాల ఆధ్వర్యంలో చైర్మన్‌ను ఎన్నుకునే పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పురం రాజేశం, మామిడి తిరుపతి, మాల కనకయ్య, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు పెసర కుమాస్వామి, ప్రధాన కార్యదర్శి ఇరవేణి రామాంజ నేయులు, ఉపాధ్యక్షులు కూనచ్చుల మహేందర్, పప్పు సదానందం, కార్య దర్శి శిల్లా పర్శరాములు, మౌటం వెంకటేష్, జెడగల శ్రీనివాస్, రేగుల రాజకుమార్, తాళ్ళ శేఖర్, బండారి శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

కరీంనగర్ రూరల్, మార్చి18: జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన దేశ ప్రధాని మోదీ సభకు పశ్చిమ జోన్‌అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఎస్సీ మోర్చా కార్యదర్శి జాడి బాల్‌రెడ్డి, విష్ణు ప్రసాద్‌రావు, ప్రతాపరెడ్డి, నాంపల్లి శంకర్, దుర్గం అంజనేయులు, రాకేష్, నాయక్, ఉపేందర్, విద్యాసాగర్, గోదారి నరేష్, ఎర్రోళ్ల ప్రశాంత్, రావుల బాస్కరాచారి, గొన్నె లక్ష్మణ్, మల్లయ్య తాటికొండ శంకర్, దీకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసన పోటీలకు శకుంతల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 18: పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హంగ్లీలో ఈనెల 18 నుంచి 23వరకు జరగనున్న జాతీయ స్థాయి యోగాసాన పోటీలకు జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర ఉపాధ్యాయురాలు మార్కొండ శకుంతల ఎంపికైంది. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసాన పోటీల్లో రజత పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఆమె ఎంపికైంది. గతంలో జరిగిన అనేక రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకాలు, రజత, బంగారు పతకాలు సాధించిన ఆమె జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ రవిందర్‌సింగ్, నాగిరెడ్డి సిద్దారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా శకుంతలను మహిళ కళాశాల ప్రిన్సిపాల్, పీడీ శ్రీధర్‌రావు, అధ్యాపక బృందం అభినందించారు.

## ఉత్సవ కమిటీల ఏర్పాటుకు సమావేశం

సుభాష్‌నగర్, మార్చి 18: ఏప్రిల్ 5, 14 తేదీల్లో నిర్వహించే బాబు జగ్జీవన్‌రాం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీల ఏర్పాటుకు ఈనెల 22న సమావేశాన్ని నిర్వహించ నున్నట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో నిర్వహించే ఈ సమావేశానికి వివిధ సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ వాదులు పాల్గొనాలని కోరారు.

## గోసంగి కుల అధ్యక్షుడికి సన్మానం

సుభాష్‌నగర్, మార్చి 18: జిల్లా గోసంగి కుల సంఘం అధ్యక్షునిగా మామిడి రమేశ్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ సన్మానించారు.

## పోలీస్ అధికారికి సన్మానం

కరీంనగర్ క్రైం, మార్చి 18: జిల్లా జైలులో పర్యవేక్షణ అధికారిగా పనిచేసి పదోన్నతిపై వెళ్తున్న జి.సమ్మయ్యను జైలు అధికారులు సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. కరీంనగర్ జైలులో పర్యవేక్షణ అధికారిగా పనిచేసిన జి.సమ్మయ్య సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్‌గా కేంద్ర కారాగారం వ్యవసాయ ఖైదీల క్షేత్రం చర్లపల్లికి వెళ్తున్నం దుకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి కే శ్రీనివాస్, జైలు డాక్టర్‌కె వేణుగోపాల్, జైలర్స్ పి.శ్రీనివాస్, బి.రమేష్, డిప్యూటి జైలర్స్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ సుధాకర్‌రెడ్డి, ఎల్ రమేష్, ఎన్ సంగీత, సిబ్బంది మెడికల్ సిబ్బంది, జిల్లా సబ్ జైలు అధికారి సిబ్బంది, మొగిలేష్, గణేష్, డాక్టర్ రమణాచారి, రఘునందన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

కరీంనగర్ క్రైం, మార్చి 18: లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కమిష నరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తు న్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు కమిష నరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్ టౌన్, టూటౌన్, త్రీటౌన్ పరిధిలోని బస్టాండ్, నాకా చౌరస్తా, గీతాభవన్ ఏరియాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా వాహనాల్లో డబ్బు, మద్యం, ఇతరవస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. వాహన తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యం

గణేశ్‌నగర్, మార్చి18: క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని మెడికవర్ ఆసుపత్రి గైనకాలజిస్టు డాక్టర్ ప్రతిష్టారావు అన్నారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, ఎస్సారార్ కళాశాల మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఎస్సారార్ కళాశాలలో హెల్త్‌టాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ ప్రతిష్టారావు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ఏ కారణం చేతనైనా రావచ్చన్నారు. అయితే గతంలో మాదిరిగా క్యాన్సర్ సోకిన వారు భయపడాల్సిన పనిలేదన్నారు. తొలి దశలో గుర్తిస్తే నయం చేసేందుకు పూర్తి అవకాశాలు ఉన్నాయన్నారు. వైద్య రంగంలో రోజురోజుకు ఎన్నో మార్పులు వస్తున్నాయని అన్నారు. సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా హెచ్‌పివి వ్యాక్సినేషన్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ, శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

కరీంనగర్ రూరల్, మార్చి 18: అల్ఫోర్స్ ఈ-టెక్నో విద్యార్థులు సిల్వర్ జోన్ ఫౌండేషన్ అంతర్జాతీయ సైన్స్ ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు సాధించారు. సోమవారం కొత్తపల్లిలోని ఈ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వినరేందర్‌రెడ్డి విద్యార్థులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అత్యుత్త ప్రదర్శన కనబర్చడంతో పాటు అంతర్జాతీయ ఒలింపియాడ్‌లో విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. పాఠశాలకు చెందిన గడ్డం విహాన్‌రెడ్డి, అమ్మన్‌రెడ్డి, జి అశ్రునయారెడ్డి, సిద్విక్‌నార్ల, అమాన్ ఉల్లాబేగ్ మిర్జ, అమిత్విక్రమ్, అన్షుల్ అభినవ్ సహస్ర, కె తనీష్‌రెడ్డి, అధ్యారెడ్డిలు బంగారు పతకాలు సాధించారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి



హుజూరాబాద్‌లో చెక్‌పోస్టు వద్ద సూచనలు చేస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

హుజూరాబాద్, మార్చి 18: ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హుజూరాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద పోలీసు చెక్ పోస్టును సోమవారం హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ, ఆర్డీవో రమేష్ బాబు పరిశీలించారు. చెక్ పోస్టులోని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున భారీ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. రూ. 50వేలకు మించి డబ్బులు తీసుకెళ్లద్దన్నారు. అధిక మొత్తంలో మద్యం తీసుకెళ్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. టౌన్ సీఐ బొల్లం రమేష్, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఇల్లందకుంట: ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. సోమవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆర్డీవో రమేష్‌బాబుతో కలిసి ఏసీపీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా డబ్బులు తీసుకెళ్లినట్లయితే సరైన ఆధారాలతో రూ. 50వేల లోపు తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా అక్రమంగా మద్యం తరలిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. చెక్‌పోస్టు 24గంటలు అధికారుల పర్యవేక్షణలో ఉంటుందని, వాహనదారులు సహకరించాలని కోరారు. తహసీల్దార్ రాణి, ఎస్ఐ రాజకుమార్, ఏఎస్ఐ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేసవి నీటి ఎద్దడి లేకుండా చూడాలి

గంగాధర, మార్చి 18: వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శ్రీరాం మధుకర్ అన్నారు. సోమవారం గంగాధర ఎంపీపీ మధుకర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి సభ తీర్మానాలు చేయకుండా నామమాత్రంగా సాగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాము, తహసీల్దార్ రమేష్‌బాబు, సీడీపీవో కస్తూరి, పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలుముద్దం జమున, తడిగొప్పుల రజిత, లింగారెడ్డి, భాగ్యలక్ష్మి,అట్ల రాజిరెడ్డి, దూళం లక్ష్మి పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్టు పార్టీ కమిటీ ఎన్నిక

హుజూరాబాద్: హుజూరాబాద్‌లో మహాజన సోషలిస్టు పార్టీ నూతన కమిటీని టి వసంత్ అధ్యక్షతన సోమవారం ఎన్నుకున్నారు. నియోజకవర్గ కన్వీనర్‌గా ఎ కేశవులు, మండల కన్వీనర్‌గా టి భాస్కర్, కో-కన్వీనర్లుగా బి సంపత్, కె వీరస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఆర్ రామచంద్రం, ఎం శ్రీనివాస్, సాగర్, వెంకటస్వామి, సారయ్య, ఆంజనేయులు, రవీందర్ పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

మానకొండూర్, మార్చి 18: తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అన్నారు. మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన సుదగోని రాజేశ్ 13వ వర్ధంతి సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులు అయ్యారని వారి త్యాగాల ఫలితమే నేడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ అమరులను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంతకు ముందు రాజేశ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థాని జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు పడాల శంకరయ్య, బోళ్ళ వేణుగోపాల్, బిఆర్ఎస్ నాయకులు నల్లగొండ తిరుపతి, గడ్డి గణేష్, తాల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజేశ్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : కవ్వంపల్లి



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

గన్నేరువరం, మార్చి 18: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, ఖాసింపేట ప్రజలు తనను అధిక మెజారిటీతో గెలిపించినందుకు వారికి రుణపడి ఉంటానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఖాసింపేట గ్రామంలో సోమవారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ బద్దం సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, జీపీ పాలకవర్గం మొత్తం 60 మంది పార్టీలో చేరగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణాచారి, సందవేని ఐలయ్య పాల్గొన్నారు.

**తిమ్మాపూర్:** మండలంలోని పోరండ్ల గ్రామంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించారు. గ్రామంలో ప్రజలు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. తోటపల్లి రిజర్వాయర్ నుంచి గ్రామంలోని వస్తున్న కాలువ ద్వారా పూర్తి స్థాయిలో పంటలకు నీరు అందడం లేదని రైతులు ఎమ్మెల్యే కవ్వంపల్లి దృష్టికి తీసుకెళ్లగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు.

**శంకరపట్నం:** మండలంలోని కన్నాపూర్, ముత్తారం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన తాళ్లపల్లి శోభ, రెడ్డి కుమారస్వామి, కాటం రమాదేవి, బొంగోని సాయిలుగౌడ్ కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. కాచాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మెల్యే ఆయనను పరామర్శించారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

వీణవంక,మార్చి 18: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజిక వర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. నాయకులు కొమ్మిడి రాకేష్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సుకాశి యాదగిరి, మాదాసి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని కూలీ మృతి

కరీంనగర్‌క్రైం, మార్చి 18: కొత్తపల్లి మండలం బావుపేట సమీపంలో టిప్పర్ ఢీకొని మధ్యప్రదేశ్‌కు చెందిన కూలీ పునారాం యాదవ్ మరణించారు. ఎన్‌టీఆర్ కాలనీ నుంచి బావుపేటకు సైకిల్‌పై వెళ్తుండగా టిప్పర్ (టిఎస్12యుబి 4146) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పునారం అక్కడికక్కడే మరణించినట్లు మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

కరీంనగర్ రూరల్, మార్చి 18: కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామానికి చెందిన బుర్ర హనుమాండ్లు తాటిచెట్టుపై నుంచి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. తాటిచెట్టుపై నుంచి పడిపోవడంతో చేయి, మోకాళ్లకు తీవ్ర గాయాలు కాగా వెంటనే కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## సోమవారం మాత్రమే ఫిర్యాదుల స్వీకరణ -సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం, మార్చి 18: లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయినందున ప్రతి సోమవారం నాడు మాత్రమే బాధితుల నుండి ఫిర్యాదులను కంప్లైంట్ సెల్ నందు స్వీకరించనున్నట్లు పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ సభ ఎన్నికల దృష్ట్యా పోలీసులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉంటారని ఒక ముందు కమిషనరేట్ కంప్లైంట్స్ సెల్ నందు ఫిర్యాదు చేయదలచిన వారు ప్రతి సోమవారం నాడు మాత్రమే ఫిర్యాదు చేయాలని ప్రజలు సహకరించాలని కోరారు.

## ● సంక్షిప్త సమాచారం..

●గణేశ్‌నగర్, మార్చి 18: ఈ విద్యాసంవత్సరం ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్, అటానమస్ కళాశాల నుండి 14 సబ్జెక్టుల లో జిజ్ఞాస ప్రాజెక్టులు సమర్పించగా ఎనిమిది ప్రాజెక్టులు (తెలుగు, హిందీ, భౌతిక శాస్త్రం, మైక్రోబయాలజీ, ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ కామర్స్, కంప్యూటర్ సైన్స్) రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

●గణేశ్‌నగర్: ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక రోజు అవగాహన సదస్సు ఇంటర్ పర్సనల్ స్కిల్స్ అనే అంశంపై నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ట్రైనర్ ప్రవీణ్ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినటువంటి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ, టీ.ఎస్.కె.సి కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్ మారుతి పాల్గొన్నారు.

●కరీంనగర్‌రూరల్: నగరంలోని తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ చేయూత నందించారు. తీగలగుట్టపల్లి నుంచి నగునూరులోని పరీక్షా కేంద్రానికి వెళ్లడానికి ఉన్న ఇబ్బందులను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకుని నిత్యం 14 మంది పదవ తరగతి విద్యార్థులకు అనువుగా ఆటోను ఏర్పాటు చేశారు.

●కరీంనగర్ కల్చరల్: రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం, వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన జిల్లా కేంద్రంలో నివాసముంటున్న విశ్రాంత ప్రిన్సిపాల్, చరిత్ర పరిశోధకుడు, రచయిత డాక్టర్ చెన్నమాధవుని శ్రీనివాసరాజు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తంగెడ కిషన్‌రావు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కాగా శ్రీనివాసరాజు మంగళవారం హైదరాబాద్‌లో పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు కవులు, రచయితలు, సాహిత్య, చరిత్రాభిమానులు అభినందనలు తెలిపారు.

●సుభాష్‌నగర్: కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్ కోరారు. గురువారం నగరంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాధిగా కురుమ కులస్తులను అణచివేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలు గ్రహించి గొల్ల కులస్తులకు, కురుమ కులస్తులకు రెండు వేరు వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు.

● హుజూరాబాద్‌రూరల్: పట్టణ శివారులోని దమ్మక్కపేట రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి చందుపట్ల సునీల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

● వీణవంక: మండలంలోని ఎల్బాక గ్రామంలో అకాల వర్షానికి నష్టపోయిన వరి, మొక్కజొన్న పంటలను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ల వెంకటరెడ్డి, సిఐటియు మండల అధ్యక్షుడు పిల్లి రవి వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మూదం బుచ్చయ్య,రేండ్ల ఐలయ్య,మడికొండ ఎల్లయ్య,మాడ తిరుపతిరెడ్డి, శంకర్, రాజు తదితరులున్నారు.

● రామడుగు : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ శ్రేణులు జగిత్యాల జిల్లాలో సోమవారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు తరలివెల్లారు. మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజేపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెల్లారు.

● జమ్మికుంట రూరల్: జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన సురేష్ కుమార్తె వివాహానికి ఎస్ఆర్‌కె పాల డైరీ చైర్మన్ బండారి మారుతి తన సంస్థ ఉద్యోగుల ద్వారా పుస్తెమట్టెలు అందజేశారు.

● జమ్మికుంట, మార్చి 18: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల దారు సలాం మసీదు ముందు ఏర్పాటు చేసేందుకు ఎల్ఈడి లైట్లను తన సొంత ఖర్చులతో కౌన్సిలర్ శ్రీపతి నరేష్ సోమవారం ఆందజేశారు.

● ఇల్లందకుంట: తెలంగాణ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన మెట్టు సాయికుమార్‌ను జిల్లా పిషరీస్ చైర్మన్ బండి మల్లేష్ సోమవారం మర్యాద పూర్వకంగా హైద్రాబాద్‌లో కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఎన్ ప్రీతమ్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడేపు సారంగపాణి హైద్రాబాద్‌లో తన నివాసంలో కలిశారు.

● హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక వార్షికోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ హనుమకుమార్ తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక రంగాల్లో రాణించేందుకు పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

● గంగాధర: మండలంలోని గట్టుబూత్కూర్‌కు చెందిన బొమ్మరవేని ధశరథం కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ధశరథం మూడు రోజుల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి పరామర్శించారు.

● హుజూరాబాద్: హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు స్టడీ ప్రాజెక్టులో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాదేవి సోమవారం తెలిపారు.

● తిమ్మాపూర్ : ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకే గ్రామంలో పోలీసులు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు తిమ్మాపూర్ సర్కిల్ సిఐ కర్రె స్వామి పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా హెడ్ క్వార్టర్‌కు చెందిన సాట్ పోలీసులు, ఎల్ఎండి పోలీసులతో కలిసి తిమ్మాపూర్ గ్రామంలో కవాతు నిర్వహించినట్లు సీఐ తెలిపారు.